https://teluguislam.net



# శవపేటిక

**118వ అంశం :** శవాన్ని తొందరగా తీసివేయాలి.

(1) హజరత్ అబూహుర్రైరా(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. శవాన్ని ఖననం చేయటంలో తొందర చేయండి. మృతుడు పుణ్యాత్ముడైతే అతను తన పుణ్యస్థలానికి త్వరగా చేరుకుంటాడు. ఒకవేళ పుణ్యాత్ముడు కాకపోతే అతని పాపభారం నుండి మీరు త్వరగా విముక్తి పొందగలరు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

(2) హజరత్ అబుసఈద్‌ఖుద్రీ(రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా ఉపదేశించారు. శవకార్యాలు పూర్తయి దాన్ని ప్రజలు తమ భుజాలపై ఎత్తుకున్నప్పుడు - ఆ శవం పుణ్యాత్ముడైతే నన్ను త్వరగా తీసుకువెళ్ళండి అంటుంది. ఆ శవం పాపాత్ముడైతే అయ్యో, అయ్యో ఎక్కడికి తీసుకుపోతున్నారు" అని హాహాకారాలు చేస్తుంది. దాని శబ్దాన్ని, అరుపులను మానవుడు తప్ప ఇతర జీవులు, వస్తువులు అన్ని వింటాయి. మానవులు ఆ శవం అరుపులు వింటే స్పృహతప్పి పడిపోతారు. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**119వ అంశం :** ముస్లిం యొక్క శవవాహనం(జనాజా)వెంటపోవటం ఇతర ముస్లింలందరూ నెరవేర్చవలసిన బాధ్యత మరియు విధి.

హజరత్ అబూహుర్రైరా (రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం) ఇలా బోధించారు. ఒక ముస్లిం గురించి ఇతర ముస్లింలందరూ నిర్వహించవలసిన విధులు ఐదు: 1.సలాం చేస్తే జవాబివ్వటం (అస్సలాము అలైకుం - అంటే వ అలైకుముస్సలాం - అనటం) 2. అనారోగ్యంగా వుంటే పరామర్శించటం, 3. శవం (శవపేటిక) వెంట పోవటం, 4. ఆహ్వానిస్తే అంగీకరించటం, 5. ఎవరైనా ముస్లిం తుమ్మి "అల్ హమ్దులిల్లాహ్" అని పలికితే అతనికి జవాబుగా 'యర్హముకల్లాహ్' అని పలకటం. (దీన్ని బుఖారీ పేర్కొన్నారు.)

**120వ అంశం :** స్త్రీలు శవవాహనం వెంట వెళ్ళకపోవటం మంచిది.

హజరత్ ఉమ్మె అతియ్యా (ప్రవక్తగారి శిష్యురాలు) ఇలా తెలిపారు. శవం (శవపేటిక) వెంట మేము (స్త్రీలు) స్మశానమునకు పోకూడదని శాసించబడింది. కాని దాని గురించి అంత కఠినంగా వాదించలేదు. (దీన్ని బుఖారీ 313 పేర్కొన్నారు.)

**121వ అంశం :** ఏదైనా శవం వద్ద లేదా శవవాహనం వెంట ఇస్లాం వ్యతిరేక పనులు జరుగుతుంటే దానివెంట పోరాదు.

హజరత్ ఇబ్నెఉమర్ (రఅ) ఇలా తెలిపారు. ఏదైనా శవపేటిక వెంట నౌహామాతంలు చేసే స్త్రీలు (గట్టిగా అరుస్తూ, శోకాలు రాగాలు తీస్తూ శరీరాన్ని గాయపర్చుకునేవారు) ఉంటే అటువంటి వారు శవం వెంట పోవలదని ప్రవక్త (స) గారు ఆదేశించారు. (దీనిని అహ్మద్ ఇబ్నెమాజహ్1573 అహకాముల్ జనాయిజ్‌లో పేర్కొన్నారు.)

**122వ అంశం :** శవపేటిక వెంట సువాసన అగ్ని మెదలగునవి తీసుకుపోరాదు.

హజరత్ అబూహుర్రైరా (రఅ) ఇలా తెలిపారు. ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహివసల్లం)

https://teluguislam.net



ఇలా బోధించారు. శవం వెంట అరుపులుండరాదు. అగ్ని ఉండరాదు. (దీన్ని అహ్మద్ 427, (అబూదావూద్ 2/64) పేర్కొన్నారు.

గమనిక: ఒకవేళ చీకటిగా ఉంటే అవసరానుసారం దీపం తీసుకుపోవచ్చు.

**123వ అంశం :** శవపేటిక వెంట అరవటం, బిగ్గరగా కలిమా చదవటం, ఖుర్ఆన్ వాక్యాలు పఠించటం మొదలగునవి చేయరాదు.

హజరత్ ఖైస్‌బిన్ అబ్బాద్ (రఅ) ఇలా తెలిపారు శవాల వద్ద, శవపేటికల వెంట బిగ్గరగా అరవటాన్ని ప్రవక్తగారి అనుచరులు అసహ్యించుకునేవారు. (దీన్ని బైహఖి 4/74) అహమ్మద్ 48, అబునుఅయీమ్9/58 పేర్కొన్నారు.)

**124వ అంశం :** శవవాహనం వెంట ముందు, వెనుక, కుడివైపు, ఎడమవైపు నలువైపుల నడవవచ్చు. కాని వెనుక నడవటం మంచిది.

**125వ అంశం :** శవం వెంట వాహనంపై వెళ్ళవచ్చు గాని శవం వెనుక వెళ్ళాలి.

(1) హజరత్ అలి ؓ ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహిసల్లం) ఇలా బోధించారు: శవపేటిక ముందు నడిచేకంటే దానివెనుక నడవటం మంచిది. (దీన్ని అహ్మద్ బైహఖీ, అల్బాని గారు అహకాముల్ జనాయిజ్94లో పేర్కొన్నారు.)

(2) హజరత్ మోగీరా ؓ ఇలా తెలిపారు: ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహ్ అలైహివసల్లం) ఇలా బోధించారు: ఎవరైనా శవం వెంట వాహనంపై ఉంటే దాని వెనుక ఉండాలి. శవపేటిక వెంట నడిచేవారు దాని వెనుక, దాని ముందు, దాని కుడివైపు, దాని ఎడమవైపు నడవవచ్చు. కాని శవపేటికకు కాస్త దగ్గరగా నడవాలి. (దీన్ని అబూదావూద్ 2723 సహిహ్ పేర్కొన్నారు.)

**126వ అంశం :** శవపేటిక భుజాల పై ఉన్నంతవరకు అనగా భుజాలనుండి దించనంతవరకు దానివెంట నడిచేవారు కూర్చోకూడదు.

హజరత్ అబూ సఫీద్ ఖద్‌రీ ؓ ఉల్లేఖన ప్రకారము ప్రవక్త సల్లెలాహు ఆలయ్‌హివసల్లమ్. ఇలా ఉపదేశించారు. మీరు జనాజానిచూస్తే నిలబడండి. మరి ఎవరైతే జనాజా వెంట వెల్తారో జనాజా భూమిపై పెట్టెవరకు కూర్చోరాదు. (బుఖారీ, ముస్లిమ్). శవపేటిక వెంట నడిచేవారు ఆ శవపేటిక భూమి పై ఉంచబడేవరకు కూర్చోరాదు. (దీన్ని బుఖారీ మరియు ముస్లిం పేర్కొన్నారు.)

**127వ అంశం :** శవపేటిక ఎత్తినవారు వజూ చేస్తే మంచిది. 102వ అంశంలో పేర్కొన్న హదీసు చూడండి.

https://teluguislam.net



## 'శవపేటిక' విభాగంలో ప్రవక్తగారి (సున్నత్) సదాచారాలతో, ఆయన అనుచరుల (సహాబా) సదాచారాలతో సంబంధం లేని కొన్ని తప్పుడు కార్యాలు:

1. శవపేటిక పై పూలువేయటం, లేదా దాన్నలంకరించటం.

2. శవపేటిక పై అలంకరించిన దుప్పటి పర్చటం.

3. కలిమా లాఇలాహ లేదా వేరే ఏదైనా ఖుర్ ఆన్ వాక్యం వ్రాసి ఉన్న ఆకుపచ్చని వస్త్రం లేదా దుప్పటి శవపేటిక పై కప్పటం.

4. శవపేటికను (శవాన్ని) ఎత్తుకుని ఇంటినుండి తీసుకుపోయే సమయాన ప్రత్యేక దానధర్మాలు చేయటం.

5. శవపేటికను (శవాన్ని) ఎత్తుకుని సజ్జనుల సమాధుల ప్రదక్షిణ చేయించటం.

6. సజ్జనుల శవం మరియు శవపేటిక తేలికగా వుంటుందని, దుర్జనుల శవం మరియు శవపేటిక బరువుగా వుంటుందని భావించటం.

7. శవాన్ని తీసుకుపోయే ముందు ఖుర్ఆన్‌లోని రెండున్నర పాఠాలు పఠించటం.